మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 111 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad

సోమవారం 22 జూలై 2024



లష్కర్ బోనాలు షురూ 2లో..



## నేటి నుంచి పార్లమెంటు సమావేశాలు

- బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్
- నీట్ లీకేజీపై చర్చకు విపక్షాల పట్టు
- బడ్జెట్‌లో మినహాయింపులు, సెక్షన్ 80సీ, 80డీలో మార్పులపై ఉత్కంఠ
- మోదీ 3.0 బడ్జెట్‌పై మధ్య తరగతి, వేతనజీవుల ఆశలు

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంట్‌కు బడ్జెట్ సమర్పించనున్నారు. ప్రస్తుతం ద్రవ్యోల్బణం వేగంగా పెరుగుతూ వస్తున్నది. మోదీ 3.0 ప్రభుత్వంపై ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌పై మధ్య తరగతి, వేతనజీవులు భారీగానే ఆశలు పెట్టుకున్నారు. ఈసారి ఏమైనా ఉపశమనం కల్పిస్తారా? లేదా? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత కొద్ది సంవత్సరాలుగా పన్ను స్లాబ్‌లో తగ్గింపులు, మినహాయింపుల్లో గణనీయంగా ఏమీ మార్పులు కనిపించలేదు. ఈ క్రమంలో సారైనా పన్ను శ్లాబ్‌లలో మార్పులను ఆశిస్తున్నారు.దీంతో బడ్జెట్‌లో సెక్షన్ 80సీలో మార్పులు చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఆదాయపు పన్ను సెక్షన్ 80అ కింద, సుకన్య సమృద్ధి మిగతా 2లో..

## భద్రాచలం వద్ద జరభద్రం

మొదటి ప్రమాద హెచ్చరిక జారీ.. భద్రాచలం వద్ద 44 అడుగుల నీటి మట్టం

- మరో మూడు రోజులు భారీ వర్షాలు
- జాతీయ రహదారిపైకి వరదనీరు..
- ఛత్తీస్‌గఢ్, ఒడిశాకు రాకపోకలు బంద్
- గనుల్లో నిలిచిన బొగ్గు ఉత్పత్తి
- కృష్ణమ్మకు పోటెత్తిన వరద
- జూరాల గేట్లు ఎత్తివేత..
- శ్రీశైలంకు చేరుకుంటున్న వరద నీరు
- మేడిగడ్డకు పోటెత్తిన వరద..
- ప్రాజెక్టుకు 4 లక్షల క్యూసెక్కులకుపైగా ఇన్‌ఫ్లో
- అంతే మొత్తంలో దిగువకు విడుదల
- నిండుకుండలా హుస్సేన్ సాగర్
- భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా దెబ్బతిన పంటలు
- రాగల మూడురోజులూ.. తెలంగాణలో భారీ వర్షాలు!



హైదరాబాద్,భద్రాచలం (ప్రజా మంటలు): భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. నిన్న 34 అడుగులు ఉన్న గోదావరి నీటి మట్టం ఆదివారం సాయంత్రం 7 గంటలకు 43 అడుగులకు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీటి వల్ల భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం ఇంకా పెరుగుతుందని కేంద్ర జల వనరుల శాఖ అధికారులు చెబుతున్నారు. మత్స్యకారులు గోదావరి వద్దకు వెళ్ల వద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. వరద నీరు పెరగడంతో భద్రాచలం స్నాన ఘట్టాల ప్రాంతంలోని చాలా మెట్లు నీటిలో మునిగిపోయాయి. చర్ల మండలం వద్ద ఈత వాగుపై నుంచి వరద నీరు పారడంతో నాలుగు గ్రామాలకు రాక పోకలు నిలిచిపోయాయి. దుమ్ముగూడెం మండలం వద్ద సీతవాగు, గుబ్బల మంగి వాగు ఉధృతంగా ప్రవహించడంతో పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగింది. భద్రాచలం నుంచి ఛత్తీస్‌గఢ్, ఒడిశాలకు వెళ్లే ప్రధాన రహదారి చట్టి వద్ద వరద నీరు చేరడంతో తెలంగాణ నుంచి ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గోదావరి దిగువన ఉన్న శబరి నదికి వరద నీరు భారీగా పోటెత్తడంతో భద్రాచలం నుంచి వరద నీరు దిగువకు మిగతా 2లో..

### పొలిట్రిక్స్

ఊహల బడ్జెట్లో ఉపాధి
ఆశల పల్లకే అన్నోయ్,
ఆదమరచి నిద్రపోతే
అంతే సంగతి బాబోయ్ !

'వికసిత' భారతమంటూ
మాయచేయు లెక్కలు,
పన్నులకే ప్రాధాన్యత
ఇచ్చుకునే 'ధోరణి' లు !

-న్యాలకంటి నారాయణ
9346200066



## నేడు జరిగే ఎన్‌డిఎస్‌ఎపై ఢిల్లీలో సిఎం రేవంత్ సమీక్ష

మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు

పరీక్షలు, కమిషన్ విచారణపై పలు సూచనలు

ఢిల్లీ(జనంసాక్షి): మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు, పరీక్షలు,కమిషన్ విచారణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ, రాష్ట్ర నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సమావేశమయ్యారు. ఢిల్లీలో శనివారం జరిగిన నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) సమావేశంలో మిగతా 2లో..


## వరద బాధితులను ఆదుకుంటాం

- పెద్దవాగును పరిశీలించిన మంత్రి తుమ్మల
- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

హైదరాబాద్,భద్రాచలం (ప్రజా మంటలు): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని పెదవాగు కొట్టుకుపోవ డంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెదవాగు ప్రాజెక్ట్‌ను ఆయన పరిశీలించారు. నీట మునిగిన ఇండ్లను పరిశీలించి బాధితులకు తక్షణం సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధితులను ఆదుకంటామని హామీనిచ్చారు. కాగా,పెదవాగు కొట్టుకుపోవడంపై జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. వర్షా కాలానికి ముందు పెదవాగు ప్రాజెక్టు స్థితిగతులు ఏంటి అనే వివరాలను మిగతా 2లో..



### ప్రజా నాడి




## అమెరికా అధ్యక్ష ఎన్నికల నుండీ వైదొలగిన జో బెయిడెన్

న్యూ ఢిల్లీ జూలై 21 (ప్రజా మంటలు):: యుఎస్ అధ్యక్ష రేసు నుండి తాను వైదొలుగుతున్నట్లు అధ్యక్షుడు జో బిడెన్ ఆదివారం ప్రకటించారు. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై నవంబర్ ఎన్నికలకు కేవలం నాలుగు నెలల ముందు డెమొక్రాటిక్ అభ్యర్థిగా ఉన్న బెయిడన్ వైదొలగడం, మరో కొత్త అభ్యర్థి ఎన్నిక, డెమొక్రటిక్ పార్టీకి సంక్లిష్టం కానుంది.

"మీ అధ్యక్షుడిగా పనిచేయడం నా జీవితంలో గొప్ప గౌరవం. తిరిగి ఎన్నిక కావాలనేది నా ఉద్దేశం అయితే, నేను తప్పుకోవడం మరియు పూర్తిగా దృష్టి పెట్టడం నా పార్టీకి మరియు దేశానికి మేలు చేస్తుందని నేను నమ్ముతున్నాను. నా మిగిలిన పదవీకాలానికి అధ్యక్షుడిగా నా బాధ్యతలను నెరవేర్చడంపై" అని బైడెన్ అన్నారు.

"నా నిర్ణయం గురించి మరింత వివరంగా ఈ వారం చివర్లో" దేశాన్ని ఉద్దేశించి మాట్లాడతానని రాష్ట్రపతి చెప్పారు.

81 ఏళ్ల అధ్యక్షుడి వయస్సు, ఆరోగ్యం మరియు క్షీణిస్తున్న ప్రజాదరణపై ఆందోళనల కారణంగా నామినీగా బిడెన్‌తో గెలిచే పరిమిత అవకాశాలను చూసిన డెమొక్రాటిక్ నాయకులు, నిర్వాహకులు మరియు దాతల నుండి తీవ్రమైన ఒత్తిడి తర్వాత, విస్తృతంగా ఊహించిన నిర్ణయం వచ్చింది.



బిడెన్ యొక్క పేలవమైన చర్చ పనితీరు మరియు అస్థిరమైన బహిరంగ ప్రదర్శనలు అతని మరొక పదవీకాలం సేవ చేయగల సామర్థ్యంపై ఓటర్లలో సందేహాలకు ఆజ్యం పోశాయి.

బిడెన్ ఉపసంహరణ సంక్లిష్ట ప్రక్రియను ప్రేరేపిస్తుంది, పార్టీ తన నామినేషన్ విధానాలను సర్దుబాటు చేయడం మరియు రాష్ట్ర స్థాయిలో చట్టపరమైన సవాళ్లను నావిగేట్ చేయడం అవసరం.

అతని ప్రకటన పూర్తి పాఠం ఇక్కడ ఉంది. నా తోటి అమెరికన్లు, గత మూడున్నరేళ్లలో మనం దేశంగా గొప్ప ప్రగతి సాధించాం. నేడు, అమెరికా ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థను కలిగి ఉంది. మన దేశాన్ని పునర్నిర్మించడంలో, వృద్ధులకు మందుల ఖర్చులను తగ్గించడంలో మరియు రికార్డు సంఖ్యలో అమెరికన్లకు సరసమైన ఆరోగ్య సంరక్షణను విస్తరించడంలో మేము చారిత్రాత్మక పెట్టుబడులు పెట్టాము. విషపూరిత పదార్థాలకు గురైన మిలియన్ల మంది అనుభవజ్ఞులకు మేము క్లిష్టమైన అవసరమైన సంరక్షణను అందించాము. 30 ఏళ్లలో తొలి తుపాకీ భద్రతా చట్టాన్ని ఆమోదించింది. సుప్రీంకోర్టులో మొదటి ఆఫ్రికన్ అమెరికన్ మహిళగా నియమితులయ్యారు. మరియు ప్రపంచ చరిత్రలో అత్యంత ముఖ్యమైన వాతావరణ చట్టాన్ని ఆమోదించింది. అమెరికా ఈనాటి కంటే మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

## నేటి నుంచి పార్లమెంటు సమావేశాలు

యోజన, ఈపీఎఫ్, పీపీఎఫ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్, ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్, నేషనల్ పెన్షన్ సిస్టమ్ మొదలైన పథకాలలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు రూ. 1.5 లక్షల వరకు పన్ను మినహా యింపు పొందుతున్నారు. ఈ సారి బడ్జెట్‌లోరూ.2 లక్షల నుంచి రూ.3లక్షల వరకు మినహాయింపులను పెంచే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇదే జరిగితే దేశంలోని కోట్లాది మంది పన్ను చెల్లింపుదారులకు భారీ ప్రయోజనం చేకూరనున్నది. గత కొన్నేళ్లుగా ఆదాయపు పన్ను చట్టంలోని 80సీలో ఎలాంటి మార్పులు చోటు చేసుకోలేదు.ఈ క్రమంలో గతకొంతకాలంగా పన్ను మినహాయింపులు పెంచాలనే డిమాండ్ ఉన్నది. బడ్జెట్‌కు ముందు జరిగిన భేటీల్లో 80సీ కింద మినహాయింపులు పెంచాలని సీఏ ఇన్‌స్టిట్యూట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను డిమాండ్ చేశాయి. ఇదే కాకుండా 80డీ కింద ఆరోగ్య బీమాపై ప్రీమియంపై పన్నును కూడా రెట్టింపు చేసే అవకాశం ఉన్నది. 80డీలో కొద్ది సంవత్సరాలుగా ఎలాంటి మార్పులు జరుగలేదు. ఈ సెక్షన్‌లోనూ మినహాయింపులను పెంచాలని కేంద్ర ఆర్థిక మంత్రికి వినతులు వచ్చాయి. గత కొన్నేళ్లుగా ఆరోగ్య బీమా ప్రీమియం ప్రతి ఏటా 10–25 శాతం చొప్పున పెరుగుతుండడం గమనార్హం. పన్ను చెల్లింపుదారుల కోరిక మేరకు కేంద్రం బడ్జెట్‌లో ఈసారి మినహాయింపులు ఇస్తుందా? లేదా? మరో రెండురోజుల్లో తేలిపోనున్నది. చర్చకు వచ్చిన అంశాలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆయా అంశాలపై ముఖ్యమంత్రి తన అభిప్రాయాలను వారికి తెలియజేశారు. సోమవారం ఢిల్లీలో జరగనున్న ఎన్‌డీఎస్‌ఏ సమావేశంలో అధికారులు, ఇంజినీర్లు సమావేశంపైన ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

## వరద బాధితులను ఆదుకుంటాం

తనిఖీలు చేశారా? పెదవాగుకు సంబంధించిన సమగ్ర వివరాలు, ప్రాజెక్టు పూర్తిగా కొట్టుకోవడానికి గల కారణాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశిం చింది. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన నలుగురికి మెమోలు జారీ చేసింది.పెదవాగు ప్రాజెక్టు పరిధిలో 30 మంది పనిచేయాల్సి ఉండగా.. కేవలం 10 మంది మాత్రమే పనిచేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రాజెక్టు విషయంలో నిర్లక్ష్యం వహించిన ఈఈ సురేశ్‌కుమార్, డీఈఈ కృష్ణ, ఏఈఈ కృష్ణతో పాటు మరో అధికారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ సెక్రటరీకి భద్రాద్రి జిల్లా చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి లేఖ రాసిన విషయం తెలిసిందే.

# భద్రాచలం వద్ద జరభద్రం




నెమ్మెదిగా ప్రవహిస్తోంది. ప్రస్తుతం భద్రాచలం వద్ద 9లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. గోదావరి వరదపోటుతో తెలంగాణ– ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంత మైన టేకులగూడెం సమీపంలో 163వ నెంబరు జాతీయ రహదారిపై వరదనీరు చేరింది. దీంతో రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వరదపోటు తీవ్రంగా ఉండడంతో జాతీయరహదారిలో వాహనాల రాకపోకలను అధికారులు నిషేధించారు. వాహనాలు వెళ్లకుండా ట్రాక్టరు, ట్రక్కులను అడ్డు పెట్టారు. పంచాయతీ, పోలీసు సిబ్బంది అక్కడే ఉండి.. వరదనీటిలో వెళ్లేందుకు ప్రయత్నించే వాహనదారులను అడ్డుకుంటున్నారు. వరద పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు.మరో వైపు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం వద్ద గోదావరిలో క్రమంగా నీటి ప్రవాహం పెరుగుతోంది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద నీటిమట్టం 10 అడుగులకు చేరింది. దీంతో ధవళేశ్వరం నుంచి 7.5లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి, డెల్టా కాలువలకు 1800 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు.

నిండుకుండాల హుస్సేన్ సాగర్

గత మూడు రోజులుగా ఎడతెరిపిలేని వానతో హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ జలాశయానికి వరద పోటెత్తుతోంది. వరద నీటితో ప్రస్తుతం హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది.దాంతో మారియట్ హోటల్ వద్దనున్న మత్తడి వద్ద సందడి వాతావరణం నెలకొంది. భారీగా దిగువకు దూకుతోన్న నీటిని చూసేందుకు స్థానికులు ఆసక్తి చూపారు. సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం(ఎఫ్‌టీఎల్) 514.75 మీటర్లుకాగా ప్రస్తుతం 513.23 మీటర్ల నీటి మట్టం నమోదైంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాగల మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో దిగువన ఉండే కవాడిగూడ, మిగిలిన ప్రాంతాల ప్రజలను జీహెచ్‌ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు.కాగా భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. నిన్న 34 అడుగులు ఉన్న గోదావరి నీటి మట్టం ఆదివారం సాయంత్రం 4 గంటలకు 41.09 అడుగులకు చేరింది.ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీటి వల్ల భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం ఇంకా పెరుగుతుందని కేంద్ర జల వనరుల శాఖ అధికారులు చెబుతున్నారు. భద్రాచలంలో నీటిమట్టం 43 అడుగులకు పెరిగితే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీచేయనున్నారు. వరద నీరు పెరగడంతో భద్రాచలం స్నాన ఘట్టాల ప్రాంతంలోని చాలా మెట్లు నీటిలో మునిగిపోయాయి. చర్ల మండలం వద్ద ఈత వాగుపై నుంచి వరద నీరు పారడంతో నాలుగు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దుమ్ముగూడెం మండలం వద్ద సీతవాగు, గుబ్బల మంగి వాగు ఉధృతంగా ప్రవహించడంతో పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగింది. భద్రాచలం నుంచి ఛత్తీస్‌గఢ్, ఒడిశాలకు వెళ్లే ప్రధాన రహదారి చట్టి వద్ద వరద నీరు చేరడంతో తెలంగాణ నుంచి ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గోదావరి దిగువన ఉన్న శబరి నదికి వరద నీరు భారీగా పోటెత్తడంతో భద్రాచలం నుంచి వరద నీరు దిగువకు నెమ్మెదిగా ప్రవహిస్తోంది. ప్రస్తుతం భద్రాచలం వద్ద 8,38,117 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. గోదావరి వరదపోటుతో తెలంగాణ– ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతమైన టేకులగూడెం సమీపంలో 163వ నెంబరు జాతీయ రహదారిపై వరదనీరు చేరింది. దీంతో రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వరదపోటు తీవ్రంగా ఉండడంతో జాతీయ రహదారిలో వాహనాల రాకపోకలను అధికారులు నిషేధించారు. వాహనాలు వెళ్లకుండా ట్రాక్టరు, ట్రక్కులను అడ్డు పెట్టారు. పంచాయతీ, పోలీసు సిబ్బంది అక్కడే ఉండి.. వరదనీటిలో వెళ్లేందుకు ప్రయత్నించే వాహనదారులను అడ్డుకుంటున్నారు. వరద పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. మరో వైపు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం వద్ద గోదావరిలో క్రమంగా నీటి ప్రవాహం పెరుగుతోంది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద నీటిమట్టం 10 అడుగులకు చేరింది. దీంతో ధవళేశ్వరం నుంచి 7.5లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి, డెల్టా కాలువలకు 1800 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు.

కృష్ణమ్మ పరవళ్లు.. జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులకు జలకళ

ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. దీంతో పాలమూరు వరదాయిని జూరాల జలాశయానికి వరద నీరు పోటెత్తుతోంది. ఆదివారం ఇన్‌ఫ్లో 92 వేల క్యూసెక్కులు ఉండగా ఔట్ ఫ్లో 1.71లక్షల క్యూసెక్కులుగా ఉంది. వరద ఉధృతి పెరగటంతో 17 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318.51 మీటర్లు కాగా, ప్రస్తుత నీటి మట్టం 317.17 మీటర్లకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 9.66 టీఎంసీలు కాగా, ప్రస్తుతం నీటి నిల్వ 7.04 టీఎంసీలుగా నమోదైంది.ఎగువన వర్షాలు ఉండటంతో కృష్ణమ్మ ఉధృతి పెరుగుతోంది. జోగులాంబ గద్వాల జిల్లాలోని నదీ పరీవాహక ప్రాంతాలైన నాగర్‌దొడ్డి, గార్లపాడు, వామన్‌పల్లి ప్రాంతాల్లో తీరం వద్దకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. నారాయణపేట జిల్లాలోని కృష్ణా, మక్తల్ మండలాల పరిధి నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. మూడు, నాలుగు రోజులు భారీ వర్షాలు ఉండటంతో కృష్ణకు వరద ప్రవాహం పెరిగే అవకాశముంది. జూరాల గేట్లు ఎత్తడంతో వరద శ్రీశైలం జలాశయం వైపు పరుగులు పెడుతోంది. ఎగువ పరివాహక ప్రాంతమైన జూరాల ప్రాజెక్టు నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం పెరుగుతోంది. జూరాల ప్రాజెక్టు నుంచి 96,141 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు 821.20 అడుగులు, నీటి నిల్వ 41.6978 టీఎంసీలుగా నమోదైంది.

భద్రాద్రి జిల్లాలోని గనుల్లో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

తెలంగాణలో భారీ వర్షాలతో ప్రాజెక్టులకు వరద వచ్చి చేరుతోంది. నిర్మల్ జిల్లాలోని కడెం జలాశయానికి వరద ప్రవాహం పెరుగుతోంది. జలాశయం ఇన్‌ఫ్లో 19,686, ఔట్‌ఫ్లో 18,227 క్యూసెక్కులుగా నమోదైంది.జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 700 అడుగులు కాగా.. ప్రస్తుతం 690.875 అడుగులు ఉంది. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్‌లోకి 385 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 1387 అడుగులుగా నమోదైంది.భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 38 అడుగుల వద్ద కొనసాగుతోంది. సాయంత్రం వరకు ఇది 40 అడుగులకు చేరే అవకాశం ఉందని.. యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. భద్రాద్రి జిల్లాలోని ఉపరితల గనుల్లోకి వర్షపు నీటి చేరికతో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. ములుగు జిల్లలో జాతీయ రహదారిపైకి గోదావరి వరద నీరు చేరింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీకి 4.06 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో 85 గేట్లు ఎత్తి వరదను వదులుతున్నారు. భూపాలపల్లి జిల్లాలో కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద జలకళ సంతరించుకుంది. ఇక్కడ గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

రాగల మూడురోజులూ.. తెలంగాణలో భారీ వర్షాలు!

రాగల మూడు రోజులు తెలంగాణ వ్యాప్తంగా ఉరుములు మెరుపులతోపాటు గంటకు 30కి.మీ నుంచి 40కి.మీ వేగంతో ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.చిలికా సరస్సు వద్ద కేంద్రీకృతమైన వాయుగుండం రాత్రి ప్రస్ఫుటమైన అల్పపీడన ప్రాంతంగా బలహీనపడిందని తెలిపింది. ఈ అల్పపీడనం వాయువ్య దిశలో కదిలి ఆదివారం ఉదయం ఒడిశా–ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రానున్న 12 గంటల్లో ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో అల్పపీడనంగా బలహీనపడే అవకాశముందని వివరించింది.దీని ప్రభావంతో రాష్ట్రంలో ఆదివారం కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆదిలాబాద్, కొమురంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశముందని ప్రకటించింది. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపింది.

## అమెరికా అధ్యక్ష ఎన్నికల నుండీ వైదొలగిన జో బెయిడెన్

మెరుగైన స్థానానికి నాయకత్వం వహించలేదు.

అమెరికా ప్రజలైన మీరు లేకుండా ఇవేవీ చేయలేవని నాకు తెలుసు. శతాబ్దానికి ఒకసారి వచ్చిన మహమ్మారిని మరియు మహా మాంద్యం తర్వాత అత్యంత దారుణమైన ఆర్థిక సంక్షోభాన్ని మేము కలిసి అధిగమించాము. మేము మా ప్రజాస్వామ్యాన్ని రక్షించుకున్నాము మరియు కాపాడుకున్నాము. మేము ప్రపంచవ్యాప్తంగా మా పొత్తులను పునరుద్ధరించాము మరియు బలోపేతం చేసాము.మీ అధ్యక్షుడిగా పనిచేయడం నా జీవితంలో గొప్ప గౌరవం. మరియు తిరిగి ఎన్నిక కావాలనేది నా ఉద్దేశం అయితే, నేను పదవి నుంచి వైదొలగడం మరియు నా మిగిలిన పదవీకాలం వరకు అధ్యక్షుడిగా నా బాధ్యతలను నెరవేర్చడంపై మాత్రమే దృష్టి పెట్టడం నా పార్టీకి మరియు దేశానికి మేలు చేస్తుందని నేను నమ్ముతున్నాను.నా నిర్ణయం గురించి మరింత వివరంగా ఈ వారం తర్వాత నేను దేశంతో మాట్లాడతాను.ప్రస్తుతానికి, నన్ను తిరిగి ఎన్నికయ్యేలా చూసేందుకు కృషి చేసిన వారందరికీ నా ప్రగాఢ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ పనులన్నింటిలో అసాధారణ భాగస్వామి అయినందుకు వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్‌కి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మరియు మీరు నాపై ఉంచిన విశ్వాసం మరియు విశ్వాసానికి అమెరికన్ ప్రజలకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

నేను ఎప్పుడూ కలిగి ఉన్నదాన్ని నేను ఈ రోజు నమ్ముతున్నాను: అమెరికా చేయలేనిది ఏమీ లేదు – మనం కలిసి చేసినప్పుడు. మనం యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అని గుర్తుంచుకోవాలి.

కొత్త అభ్యర్థి ఎన్నిక డెమొక్రాట్ లకు కష్టమే

బిడెన్ ఉపసంహరణ అమెరికన్ రాజకీయాల్లో ఒక ముఖ్యమైన క్షణాన్ని సూచిస్తుంది, ఇది ఇప్పటికే వివాదాస్పద ఎన్నికల నాటకాన్ని జోడిస్తుంది. ట్రంప్ ఇటీవల పెన్సిల్వేనియాలో జరిగిన ప్రచార ర్యాలీలో హత్యాయత్నం నుండి బయటపడి, ఎన్నికలలో అధిక వాటాను నొక్కిచెప్పారు.బిడెన్ రేసు నుండి తప్పుకోవడంతో, డెమొక్రాటిక్ పార్టీ ఆగస్టులో జరిగే తమ జాతీయ సమావేశంలో కొత్త నామినీని ఎన్నుకునే అత్యవసర పనిని ఎదుర్కొంటుంది.వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్ బిడెన్ స్థానంలో ముందస్తుగా అగ్రగామిగా ఉన్నారు, ఆమె బలమైన జాతీయ ప్రొఫైల్ మరియు ఎన్నికలకు ముందు పరిమిత సమయం కారణంగా. అయినప్పటికీ, ఆమె నామినేషన్ హామీ ఇవ్వబడలేదు మరియు గవర్నర్ గావిన్ న్యూసోమ్, గవర్నర్ గ్రెట్చెన్ విట్మెర్ మరియు ఇల్లినాయిస్ గవర్నర్ %జేబీ% ప్రిట్జ్‌కర్ వంటి ఇతర వ్యక్తులు సంభావ్య ప్రత్యామ్నాయాలుగా పేర్కొనబడ్డారు.రాబోయే సమావేశంలో కొత్త నామినీని నిర్ణయించడానికి దాదాపు 4,000 మంది డెమొక్రాటిక్ ప్రతినిధులు సమావేశమవుతారు.కొత్త అభ్యర్థి నామినేషన్‌ను పొందినట్లయితే, వారు ఓటర్లకు తమను తాము పరిచయం చేసుకోవడం, ప్రచార కథనాన్ని రూపొందించడం మరియు సంక్షిప్త కాల వ్యవధిలో ట్రంప్‌ను ఎదుర్కోవడం వంటి సవాలుతో కూడిన పనిని ఎదుర్కోవలసి ఉంటుంది.

## మూసీ సుందరీకరణనకు అంత బడ్జెటా?

### - పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకన్నా ఎందుకంత మక్కువ..?

### - సీఎం రేవంత్‌ను ప్రశ్నించిన కేటీఆర్

హైదరాబాద్, (ప్రజా మంటలు):



పుట్టిన గడ్డపై మమకారం లేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు కన్నా.. మూసీ ప్రాజెక్టుపైనే ఎందుకింత మక్కువ అంటూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. మూసీని అందంగా ముస్తాబు చేసేందుకు.. మొన్న రూ.50వేలకోట్లు ఖర్చు అవుతుందన్నారని.. నిన్న.. రూ.70వేలకోట్లు వెచ్చిస్తామన్నారని.. నేడు.. రూ.1.50లక్షలకోట్లు వెచ్చిస్తామంటున్నారన్నారు. తెలంగాణ రైతుల తలరాతను మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.80వేల కోట్లయితేనే గల్లీ నుంచి ఢిల్లీదాకా గగ్గోలుపెట్టింది కాంగ్రెస్ మరి.. సుందరీకరణకే రూ.1.50లక్షల కోట్లు ఖర్చు చేస్తుందా? అంటూ విమర్శించారు. ఇంతకీ మూసీ ప్రాజెక్టుతో.. మురిసే రైతులెందరు.. నిల్వ ఉంచే టీఎంసీలెన్ని.. సాగులోకి వచ్చే ఎకరాలెన్ని.. పెరిగే పంటల దిగుబడి ఎంత.. తీర్చే పారిశ్రామిక అవసరాలెంత.. కొత్తగా నిర్మించే భారీ రిజర్వాయర్లెన్ని.. అంటూ నిలదీశారు.చివరిదశలో ఉన్న ప్రాజెక్టును పక్కనపెట్టి.. కోల్డ్ స్టోరేజీలోకి నెట్టి మూసీ చుట్టే ఎందుకింత మంత్రాంగం అంటూ ధ్వజమెత్తారు. లండన్‌లోని థేమ్స్ లాగా మారుస్తామనే వ్యూహం వెనక థీమ్ ఏంటి ? గేమ్ ప్లాన్ ఏంటీ? ముఖ్యమంత్రి గారూ అంటూ ప్రశ్నించారు. మూడింతలు పెంచిన మూసీ అంచనా వ్యయం కాంగ్రెస్ ధనదాహానికి సజీవ సాక్ష్యమని.. మూసీ ప్రాజెక్టును చేపట్టాల్సిందేనని.. సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాల్సిందేనన్న కేటీఆర్.. మాటల దశలోనే ఉన్న ప్రాజెక్టులో మూటలు పంచుకునే పని షురూ చేస్తే సహించమని స్పష్టం చేశారు. తట్టెడు మన్ను తీయకముందే.. కోట్లు తన్నుకుపోయే కుట్రకు తెరతీస్తే భరించమని.. 'మూసీ రివర్ ఫ్రంట్' పేరుతో బ్యాక్ డోర్‌లో జరుగుతున్న బాగోతాన్ని తెలంగాణ సమాజం అనుక్షణం గమనిస్తోందని.. కుంభకోణాల కాంగ్రెస్‌కు కర్రుగాల్చి వాతపెడుతుందంటూ 'ఎక్స్'లో ట్వీట్ చేశారు.

# లష్కర్ బోనాలు షురూ

### - మహాకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్

హైదరాబాద్, (ప్రజా మంటలు):



తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు.అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. సికింద్రాబాద్‌లో ఉజ్జయిని మహాకాళి బోనాలు ఘనంగా సాగుతున్నాయి. ప్రముఖులు భారీగా హాజరవుతున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్నారు. దీంతో ఆలయం వద్ద ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది. తెల్లవారుజామున అమ్మవారికి మహా హారతి, కుంకుమ, పుష్ప అర్చనలు నిర్వహించారు.అమ్మవారి బోనాల సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దంపతులు సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి అమ్మవారిని దర్శించుకొని బోనం సమర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో కొన్ని వందల సంవత్సరాల నుంచి బోనాల పండగ సంప్రదాయం ఉందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ వేడుక మనకు మాత్రమే ప్రత్యేకమన్నారు. దేశంలోని అన్నివర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు.

# కేదార్‌నాథ్ యాత్రలో విషాదం..

### - కొండచరియలు విరిగిపడి ముగ్గురి మృతి

దేహ్రాదూన్ (ప్రజా మంటలు):



ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ యాత్రలో విషాదం చోటు చేసుకుంది. గౌరీకుండ్ – చిర్బాసా మధ్యలో కొండ చరియలు విరిగిపడి ముగ్గురు భక్తులు మృతి చెందారు.మరో ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. చనిపోయిన వారిలో ఒకరు రుద్రప్రయాగ్ జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించినట్లు వెల్లడించారు. వారికి మెరుగైన చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



జగిత్యాల జులై 21 (ప్రజామంటలు): జిల్లా కేంద్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాతావరణ శాఖ అరేజ్ అలెర్ట్ జారీ చేసిన దృశ్య జగిత్యాల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. భారీ వర్షాల ముప్పు ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శిథిలమైన ఇళ్లు, విద్యుత్ సమస్యలుంటే కౌన్సిలర్లకు, మున్సిపల్, విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఉద్యోగులు, అధికారు అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల వల్ల కలిగే సిజినల్ వ్యాధులు రాకుండా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోనీ, చెత్తను తమ మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి అప్పగించాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న గృహములలో ఉండకూడదని, అలాగే విద్యుత్ స్తంభాల దగ్గరకు ఎవరు వెళ్లకూడదని, ప్రజలు అధికారుల, ప్రజాప్రతినిధుల సూచనలు సలహాలు పాటించాలన్నారు.

## వర్షానికి తెగిపడిన విద్యుత్ తీగ షాక్ తో పాడి గేదె మృతి



జమ్మికుంట జూలై 21 (ప్రజామంటలు): విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి చెందిన ఘటన జమ్మికుంట మండలం లోని శంబునిపల్లి గ్రామ పరిధిలోని పరిమల కాలనీలో చోటు చేసుకుంది. బాధితుని వివరాల ప్రకారం కాలనీ కి చెందిన చెరుకు రాజయ్య కు చెందిన పాడి గేదె మేత కోసం పొలం వైపునకు వెళ్ళింది. గేదె మేత మేస్తున్న సమయంలో గాలి వర్షానికి తెగిపడిన విద్యుత్ తీగ తగలడంతో షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది. గేదె యజమాని ఆదివారం ఉదయం గేదె కోసం వెతుకుతుండగా తెగిపడిన విద్యుత్ తీగల కింద మృతి చెందిన గేదెను గుర్తించాడు. గేదె విలువ సుమారు రూ. 60 వేలు ఉంటుందని బాధితుడి తెలిపారు. పాడి గేదె మృతి చెందటంతో తమ కుటుంబ జీవనాధారం కోల్పోయామని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని అతను కోరారు.

## శ్రీ సీతారామచంద్రస్వాముల వారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి





ఇల్లందకుంట జూలై 21 (ప్రజామంటలు) శ్రీ సీతారామచంద్ర స్వామిని రాజ్యసభ సభ్యుడు మరియు హెట్రో డ్రగ్స్ అండ్ ఫార్మసీ చైర్మన్ బండి పార్థసారథి రెడ్డి దర్శించుకోవడం జరిగింది. వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో వీరు దేవాలయం సాలహారం రాజగోపురం మరియు దేవాలయంలో లోపల గ్రానైట్ వేయించుటకు గాను 3 కోట్ల రూపాయల నిధులతో పని చేయించారు. ప్రస్తుతం దేవాలయమునకు అవసరమైన భక్తుల వసతి గృహాలు మరియు ఇతర పనులను చేయించుటకు గాను సంసిద్ధతను వ్యక్తం చేశారు. త్వరలో దేవాలయమునకు వసతి గదులు మరియు ఇతర పనులు నిమిత్తం నిధులు విడుదల చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి కె. సుధాకర్, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సాయి చరిత్ర పారాయణం





జగిత్యాల జులై 21 (ప్రజామంటలు): జిల్లా కేంద్రంలోని శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయం లో గురు పౌర్ణమి సంధర్భంగా 108 కలశాలు స్థాపించి 108 మంది భక్తులు జరిపిన సాయి సచ్చరిత్ర పారాయణము ముగిసింది. గురు పౌర్ణమి పురస్కరించుకుని, ఉదయం సుప్రభాత సేవ,7 రోజుల పాటు సాయి సచ్చరిత్ర పారాయణ ము చేసిన, భక్తులు, సాయి పాదుకలకు, సామూహిక పంచామృత అభిషేకము చేశారు. కార్యక్రమ క్రతువు ప్రముఖ పౌరాణిక, వేద పండితులు బ్రహ్మశ్రీ సభాపతి విశు శర్మ చక్కగా నిర్వచించారు. కలశ ఉద్వాసన, అవబృత స్నానం, మహదాశీర్వచనం, అన్నదానంతో కార్యక్రమాలు ముగిసాయి. ఈ కార్యక్రమంలో డా. సతీష్ కుమార్, మార కైలాసం, మనాల కిషన్, పురుషోత్తమ రావు, రాంకిషన్ రావు, రవి చంద్ర, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, కంచి కిషన్, గంగాధర్, మారుతీ రావు, సిరపురపు రాజలింగం, ఆలయ అర్చకులు వేణుమాధవాచార్యులు తిరుపతి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తల సమావేశంలో దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. భోగ శ్రావణి



జగిత్యాల జులై 21 (ప్రజామంటలు): భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు దిశా నిర్దేశించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....దశాబ్దాల పోరాటం తర్వాత సాధించుకున్న తెలంగాణ లో కెసిఆర్ 10 ఏళ్ల అహంకారపూరిత పాలనలో రాష్ట్రం పూర్తిగా ధ్వంసం అయింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఆముద రాజు,సిరికొండ రాజన్న, జగిత్యాల పట్టణ ప్రబారి మ్యాదరి అశోక్, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, ఓబిసి మోర్చా అధ్యక్షులు రాజగోపాల్ మరియు పట్టణ పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షం.. కాఫీ.. నేను..

నీలి రంగు చీర చుట్టి
నింగి అంత మెరువంగా....

ముత్యాల చినుకులే
ముంగిట్లో కురియంగా....

కుహు కుహూ రాగాలు
కోయిలమ్మ కూయంగా....

కమ్మని కాఫీయే
కళ్ళముందు కదలంగా....

పద పదమని అడుగులే
పరుగులే తీయంగా....

తహ తహమని అదరాలే
ఆత్రంగా అధరంగా...

మాటల కందని భావం
మదినిండా చేరువై....

తన్మయంతో తనువే
తాండవం చేయంగా...

కురిసే చినుకుల నడుమ
కొంగు ముడిచి ఆడంగా...

నాట్య మయూరి నేనై
నాట్యమే చేయంగా..
వర్షం..కాఫీ..
నేను...మమేకమై.



రచనజి
బుదారపు లావణ్య.
జనగామజి

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కంట్రోల్ రూమ్ నెంబర్ 90523 08621



జనగామ జూలై 21 (ప్రజామంటలు): జనగామ జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సూచించారు. జిల్లాలో అధిక వర్షపాతం నమోదు కాకపోయినా ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసేందుకు కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 90523 08621 ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో రెండు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున, వరదల కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చెరువు కట్టలు కుంటలు తెగిపోకుంట అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే నిండిన చెరువులపై నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. వరదలతో వాగులు, వంకలు పొర్లుతుండడం, లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం వంటివి ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయా ప్రాంతాలలో సిబ్బందికి విధులు కేటాయిస్తూ ప్రజలను అటువైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రతి ప్రాంతం పై అధికారులు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు వరదలు పై అవగాహన కల్పించాలన్నారు. అవసరమైన చోట హెచ్చరికలు జారీ చేయాలన్నారు. వాతావరణశాఖ అధికారులు జారీ చేసే హెచ్చరికలను పాటిస్తూ ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాల కారణంగా కూలిపోయే అవకాశం ఉన్న శిథిలావస్థకు చేరిన ఇండ్ల ను గుర్తించి వాటిని ఖాళీ చేసే విధంగా హెచ్చరికలు జారీ చేయాలన్నారు. ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాల వల్ల వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున అవసరమైన పరిసరాల పరిశుభ్రత శానిటేషన్ సమస్యలు తలెత్తకుండా, తాగునీరు కలుషితం కాకుండా అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## అధిక వర్షం నీరుతో సగం కూలిన కల్వర్టు పరిశీలించిన చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



జగిత్యాల జూలై 21 (ప్రజామంటలు): పట్టణంలోని బైపాస్ రోడ్డు 19వ వార్డులో నివాస గృహంకు అనుకోని రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న డ్రైనేజ్ కల్వర్టు ను జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పరిశీలించారు. అధిక డ్రైనేజీ వర్షం నీరు ప్రవహస్తుండడంతో కల్వర్టు సగం కూలిందని త్వరలోనే కల్వర్టు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జగిత్యాల బైపాస్ రోడ్డు పై రహదారి ఇరువైపుల ప్రమాదకరమైన చెట్లు విద్యుత్ స్తంభాలు, భారీ వర్షం కారణంగా కూలి ప్రమాదాలు జరుగతున్నాయని వెంటనే బైపాస్ రోడ్డు మీద ఉన్న చెట్లను చెట్ల కొమ్మలు తొలగించాలని అధికారులకు మున్సిపల్ చైర్పర్సన్ ఆదేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ శంకర్ ఉన్నారు.



## నిరంతర కృషితో ఉన్నత శిఖరాలకు చేరవచ్చు

### ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

జనగామ జూలై 21 (ప్రజామంటలు): విద్యార్థులు నిరంతరం కృషి చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అన్నారు. జనగామ జిల్లా ప్రజా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ అలుగుబిల్లి నర్సిరెడ్డి విద్యార్థులతో ఇష్టాగోష్టి సమావేశమయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శంకర్ రెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.... ఆరవ తరగతి విద్యార్థులు ప్రతి సంవత్సరం తమ పాఠ్యాంశాలను చక్కగా చదువుకుంటూ వెళ్తే 10వ తరగతి వెళ్లేసరికి మంచి ఫలితాలను సాధించగలరని సూచించారు. ఇప్పుడు పదవ తరగతి చదివే విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా తమ పాఠ్యాంశాలను చదువుతూ వెళ్తే ఎక్కువమంది 10 జిపిఎ సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. ఒకే పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులకు రావడం అరుదైన విషయమని, ఆ ఘనత సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించి మంచి ఫలితాలు సాధిస్తున్న ఉపాధ్యాయ సిబ్బందిని వారు చేస్తున్న కృషిని కొనియాడినారు. ప్రభుత్వ పాఠశాలలు బాగుంటేనే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా టెన్ జిపిఎస్ సాధించిన విద్యార్థి, ట్రిపుల్ ఐటీ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇచ్చారు. అయితే పాఠశాలకు పూర్తిస్థాయి భవనం లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయడానికి కృషి చేయాలని ఆప్సి చైర్మన్ రహత్ సుల్తానా మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్సీకి వినతి పత్రం అందజేశారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తరగతి గదులు లేక విద్యార్థులకు ఇబ్బంది అవుతుందని త్వరగా బాగున్నాయి చేయవలసిందిగా ఎమ్మెల్సీని అభ్యర్థించారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, జిల్లా కమిటీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సేవా దృక్పతం అలవర్చుకోవాలి

### ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

### మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



జగిత్యాల జులై 21 (ప్రజామంటలు): జర్నలిస్టుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి పని చేయడమే కాకుండా, జర్నలిస్టులందరు ఒక సమూహంగా తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వేదికగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమనీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. ఆదివారం మైనార్టీ కమ్యూనిటీ హాల్లో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ డీఎస్పీ రఘు సీనియర్ వైద్యులు డా. చందర్, డా. షహీద్ బెగ్, డా. ఎంఎ రఫీ పాల్గొన్నారు. సేవా దృక్పతం అలవర్చుకోవడం ద్వారా ప్రజల్లో సరైన గుర్తింపు లభిస్తుందని చైర్పర్సన్ అన్నారు. నిరుపేదలకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి తేవడానికి వైద్య శిబిరం నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు టీవీ సూర్యం, మైనార్టీ నాయకులు, ఉర్దూ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు మైనార్టీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 45 శాఖలతో అభివృద్ధి పథంలో గాయత్రి బ్యాంక్

### అధ్యక్షులు ముత్యాల లక్ష్మణ్ రెడ్డి

జగిత్యాల జులై 21 (ప్రజామంటలు): రూ. 2843 కోట్ల వ్యాపారంతో 45 శాఖలతో అభివృద్ధి పథంలో గాయత్రి బ్యాంకు ఉందని బ్యాంకు అధ్యక్షులు ముత్యాల లక్ష్మణ్ రెడ్డి అన్నారు. జులై 21 న జరిగిన ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యొక్క సర్వ సభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... బ్యాంకు స్థాపించిన 24 సంవత్సరాల కాలంలో, 7 లక్షల 25 వేల మంది వినియోగదారులను కలిగి 2843.44 కోట్ల వ్యాపారాన్ని కలిగి మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంకుగా అవతరించిందని, ఇట్టి అభివృద్ధికి కారణమైన బ్యాంకు ఖాతాదారులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మన బ్యాంకునకు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఆధార్ అనుసంధాన పేమెంట్ సేవలను ఏ ఈ పి ఎస్) ప్రారంభించామని అలాగే యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫేస్ సేవలు కూడా ప్రారంభించామని తెలియజేశారు. మరియు 344 బ్యాంకింగ్ కరెస్పాండెంట్స్ని నియమించి వినియోగదారుల చెంతకు బ్యాంకు సేవలను తీసుకొని వచ్చామని తెలియజేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ రూ. 22 కోట్ల 44 లక్షల నికర లాభాన్ని నమోదు చేసుకొని స్టాటుటరీ ఆడిటర్లచే ఏ క్లాస్ బ్యాంక్గా వర్గీకరించబడ్డామని తెలియజేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 90 ఆన్సైట్ ఏటిఎంల ద్వారా రూ 1342.74 కోట్ల ఏటిఎం లావాదేవీలను, 462.39 లక్షల సంఖ్యలో యు.పి.ఐ లావాదేవీలను నమోదు చేశామని తెలియజేశారు. తమ వంతు సామాజిక బాధ్యతగా బ్యాంకు యందు సేవింగ్ ఖాతాపై 1 లక్ష రూపాయల ప్రమాద భీమా సౌకర్యాన్ని అందించడం జరుగుతుందని ఇట్టి స్కీమ్ ద్వారా ఇప్పటి వరకు ప్రమాదవశాత్తు మరణించిన 566 మంది ఖాతాదారుల కుటుంబాలకు 1 లక్ష రూపాయల చొప్పున అందించి వారి కుటుంబాలకు ఆసరాగా నిలవడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో ప్రమాదవశాత్తు మరణించిన గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాదారులైన బొమ్మకంటి గణపతి, ఆమందు గంగార్, పోటువత్తిని శంకరయ్య యొక్క కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 1 లక్ష రూపాయల చొప్పున ప్రమాదబీమా చెక్కులను అందించారు. బ్యాంకు ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు బ్యాంకు అభివృద్ధి పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో బ్యాంకు ఉపాధ్యక్షులు మన్నె సౌజన్య డైరెక్టరైన ఎ. రాజిరెడ్డి, ఎ. సత్యం, వై. అశోక్, కె. శ్రీనాథ్, బి. విజయ్, వాసాల మాధవి, ఎస్. రవి కుమార్, ఆర్. సతీష్ మరియు ఇతర సభ్యులు, ఖాతాదారులు, సహకార అధికారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



## క్రైస్తవ సంఘ పరిచర్యలో 5 దశాబ్దాలు పూర్తి చేసుకున్న రెవ. డాక్టర్ నల్ల జాన్ కు ఘన సన్మానం

జనగామ జూలై 21 (ప్రజామంటలు): క్రైస్తవ సంఘ పరిచర్యలో 5 దశాబ్దాలు పూర్తి చేసుకున్న బెతెల్ బాప్టిస్ట్ చర్చి ఫౌండర్ రెవ. డాక్టర్ నల్ల జాన్ ను ఆదివారం జనగామ దర్మకంచ చర్చిలో సంఘం ఘనంగా సన్మానించింది. జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ బేతేలు బాప్టిస్ట్ చర్చిలో ఏసు క్రీస్తు దైవ ఆరాధన నడిపిస్తున్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో ప్రసంగీకులుగా పాల్గొన్నారు. నాలుగు రాష్ట్రాలలో అధ్యక్షులుగా ఉండి జనగామ పుర సమాజంలో 50 సంవత్సరాలు దేవుని సేవకే రెవ. డాక్టర్ నల్ల జాన్ అంకితమయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, స్త్రీల సమాజం, యూత్ పాల్గొన్నారు.

## బచ్చన్నపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు వినతి



జనగామ జూలై 21 (ప్రజామంటలు): జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు కొడవటూర్ సిద్దులగుట్ట ను ప్రభుత్వ పరంగా అభివృద్ధి చేసి, నిధులు మంజూరు చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు జనగాం జిల్లా పర్యటన లో భాగంగా డిసిసి జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తో పర్యటన నేపథ్యంలో భాగంగా తీన్మార్ మల్లన్న టీం జనగాం జిల్లా కోఆర్డినేటర్, టీం సీనియర్ నాయకుడు తుప్పతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. దీనికి ప్రతిగా తీన్మార్ మల్లన్న స్పందిస్తూ తప్పకుండా బచ్చన్నపేట కు జూనియర్ కళాశాల మంజూరు తో పాటు సిద్దుల గుట్ట అభివృద్ధి కోసం మండలిలో ప్రస్తావించి నిధులు మంజూరు చేపిస్తామని అన్నారు. కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు మంద దిలీప్, నాయకులు చిర్ర వీరాస్వామి, గండి ప్రవీణ్, ఆత్మకూరి సునీల్ కుమార్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## సూడా చైర్మన్ ని సన్మానించిన ఇంగిలే రామారావు...!



జనగామ జూలై 21 (ప్రజామంటలు): కరీంనగర్ లో శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ( సుడా ) చైర్మన్ మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ని సుడా చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించినందుకుగాను మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఇంకా ఇలాంటి మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడిశాల పరమేష్, గోలి కిరణ్, ఉప్పుల అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో బోనాల జాతర అమ్మవారికి బోనాలు సమర్పించిన భక్తులు

సికింద్రాబాద్ జూలై 21 (ప్రజామంటలు): పద్మారావునగర్ లోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం ఆషాడ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వందలాది మంది మహిళలు రేణుకా ఎల్లమ్మ వారికి సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి, తమ మొక్కులను తీర్చుకున్నారు. హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ లు ఆలయాన్ని సందర్శించి, అమ్మవారి పూజల్లో పాల్గొన్నారు. వచ్చే నెల 4 ఆదివారం అమ్మవారి ఫలహార బండి కార్యక్రమం ఉంటుందని ఆలయ నిర్వాహకులు ఎం. సాయిరామ్ చారి, హరిచారి లు తెలిపారు.



# "ఆడపిల్లను పుట్టనిద్దాం.....బతకనిద్దాం..ఉత్తమురాలుగా ఎదగనిద్దాం"

## "చైతన్య పథంలో సాగుతున్న బాలికా.. సాగాలి నీవింకా"

నేటి సమాజంలో బాలికలు దేనిలో తక్కువ కాదు.అన్ని రంగాల్లో ముందుంటున్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు బాలికలు మారాలి. మహిళలు ఏ రంగములో ఎదగాలన్న, అన్ని విషయాల్లో అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంది. మేము అమ్మాయిలం అనే భయాన్ని విడిచిపెట్టి నట్లయితే భవిష్యత్ లో ఉన్నత స్త్రీ గా ఉండే అవకాశం ఉంది. విద్యార్థి దశ నుండే ఈ అలవాటు బాలికలకు కలిగేలా ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు వారిని మానసికంగా బలవంతులను చేయాలి.

సమాజంలో బాలికల సంరక్షణ పట్ల అవగాహన కల్పించడానికి, బాలికల హక్కులు, ఆరోగ్యం, విద్యా, సామాజికంగా ఎదుగుదల అంశాలపై అవగాహన కల్పించడానికి ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఎన్నో అవగాహన సదస్సులు జరుపుతోంది. ఈ కార్యక్రమము స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించబడుతుంది.

ప్రపంచవ్యాప్తంగా, 129 మిలియన్ల మంది బాలికలు బడి బయట ఉన్నారు.ప్రాథమిక విద్యలో 49 శాతం దేశాలు మాత్రమే లింగ సమానత్వాన్ని సాధించాయి. మాధ్యమిక స్థాయిలో, అంతరం పెరుగుతతూనే ఉంది.42 శాతం దేశాలు దిగువ మాధ్యమిక విద్యలో లింగ సమానత్వాన్ని సాధించాయి మరియు ఉన్నత మాధ్యమిక విద్యలో 24 శాతం ఉన్నాయి.బాలికల విద్య ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేస్తు అసమానతలను తగ్గిస్తుంది. ఇది మరింత బలపడితే సమాజానికి మంచితో పాటు సామర్థ్యాన్ని పెంచేలా చేస్తుంది.

సమాజం వేగంగా పురోగమించడానికి,భారత దేశం ప్రపంచంలో అగ్రదేశాల జాబితాలో ఉండడానికి ,మానవ వనరుల అభివృద్ధికి విద్యారంగంలో వస్తున్న మార్పులు ముఖ్యమైనవి. భావి భారత పౌరులను తీర్చి దిద్దడములో విద్యావ్యవస్థ కీలకమైనది. బాలలందరికి విద్యను అందించడానికి విద్యాహక్కు చట్టం అమలవుతుంది.దీని ద్వారా బాలికలు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని అవకాశం ఉంది.

దేశాభివృద్ధి జరగాలంటే పురుషులతో పాటు మహిళలు ముందుండాలి. అందుకోసమే బాలికలకు విద్యలో మరియు ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తుంది. బాలికల,యువతుల మరియు మహిళల కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తున్నది. ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి పుట్టిందని ఆనందించే వారు కొంత మంది ఉండ వచ్చు, కానీ ఏదో తెలియని బాధ మరికొందరిలో, అయ్యో ఆడపిల్ల పుట్టిందా అనే నిట్టూర్పు ఇంకొందరిలో.

గతంలో భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్ మెంట్ మిషన్' పేరుతో ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించింది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కుడా ఈ విషయంపై పూర్తి బాధ్యత తీసుకొని వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈ విషయంపై సామాజిక అవగాహనా పెంచి, బాలికలకు విముక్తి కలిగించేందుకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుంది. ఈ అవగాహనను మరింతగా పెంచేందుకు భాగంగా, మన దేశంలో స్ఫూర్తిగొలిపే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా మహిళా సాధికారతను బాలికల విద్య, పోషకాహారం, న్యాయం, విద్య, సహాయం, సంరక్షణ వంటి అంశాలకు సంబంధించిన కనీస హక్కులపై దేశంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించేలా చైతన్యం కలిగించడానికి ప్రయత్నం చేస్తున్నారు.

బాలికల విద్యపై పెట్టుబడి పెట్టడం వల్ల సమాజాలు, దేశాలు మరియు ప్రపంచం మొత్తం రూపాంతరం చెందుతుంది. విద్యను పొందిన బాలికలు ఆరోగ్యకరమైన, ఆదర్శప్రాయంగా నిలిచే జీవితాన్ని గడపడానికి ఎక్కువ అవకాశం ఉంది. వారు కొంత ఆదాయాన్ని సంపాదిస్తు,కుటుంబానికి ఆధారమవుతున్నారు.దీనివల్ల ప్రతి నిర్ణయములో వారి ఆలోచనలు తీసుకొనే అవకాశం ఉంది.వారి ఆలోచనలు తమకు మరియు కుటుంబాలకు మెరుగైన భవిష్యత్తును అందించేలా ఉంటాయని ,వారి అనుభవం,అవగాహన వల్ల కుటుంబానికి మంచి పేరుస్తుం.

బాలికల విద్యకు అడ్డంకులకు కారణాలు అనేకం.అందులో ముఖ్యంగా పేదరికం, బాల్య వివాహాలు మరియు లింగ ఆధారిత భేదాలు, అవగాహన లోపం వంటివి కారణంగా చెప్పవచ్చు. చిన్నారులను పాఠశాలలో చేర్చేటప్పుడు పేద కుటుంబాలు తరచుగా అబ్బాయిలకు అనుకూలంగా ఉంటూ, ఇంగ్లీష్ కాన్వెంట్ స్కూల్ లో బాలికలను స్థానిక పాఠశాలల్లో చేర్చడం ఇప్పుడుకుడా గ్రామాల్లో నిత్యం కనబడుతుంది.

బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై అవగాహన ఉంటే ఆడపిల్లల పట్ల వివక్ష ఉండదు. కాబట్టి ప్రతి ఒక్కరికి అవగాహన కొరకు ఈ సందర్భాన్ని ఉపయోగించుకోవాలి.ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా కడుపులో బిడ్డ "ఆడపిల్ల" అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. పుట్టిన తరువాత కూడా అమ్మాయిలకు సమాజములో ఎన్నో ఇబ్బందులు ఎదురవుచున్నాయి. వాటిని నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించే దిశగా భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్' పేరుతో ఒక కార్యక్రమం రూపొందించింది. ఈ కార్యక్రమంలో ప్రజలందరికి ఆడపిల్లల యొక్క గొప్పతనం,వారి ఆవశ్యకతను తెలియ చేసి వారిపట్ల ఉన్న తక్కువ భావనను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు..

బాలికల రక్షణకు, బాలికల భ్రూణ హత్యల నివారణకు ప్రభుత్వం "బేటీ బచావో బేటీ పడావో" కార్యక్రమం కింద బాలికల రక్షణ కోసం, వారికి విద్యనందించేందుకు నిత్యం అవగాహన, చైతన్య కార్యక్రమలు అమలు చేస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం.. ప్రతీ వెయ్యిమంది పురుషులకు 940 మంది మాత్రమే మహిళలు ఉన్నారు. అలాగే, 6 సంవత్సరాల లోపు ఆడపిల్లలైతే ప్రతి 1000 మంది మగ పిల్లలకు 914 మంది మాత్రమే ఉన్నారు.గత పది సంవత్సరాల కాలంలో సుమారు 30 లక్షల మంది బాలికల సంఖ్య తగ్గింది. దీంతో బాల బాలికల లింగ నిష్పత్తిలో వ్యత్యాసం బాగా పెరిగింది. మొత్తం జనాభాలో బాలికల సంఖ్య తగ్గిందని కేంద్ర గణాంక శాఖ విడుదల చేసిన 'చిల్డ్రన్ ఇన్ ఇండియా – ఏ స్టాటిస్టికల్ అప్రైజల్' అనే నివేదిక ద్వారా తెలియపరిచారు.
'

సమాజంలో బాలికలు ఎదుర్కొన్న సమస్యలు గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి చాలా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. బాలల విద్యాహక్కు చట్టం అమలు కోసం, రాష్ట్రప్రభుత్వం వివిధ రకాల కార్యక్రమాలు చేపడుతోంది. అందులో ముఖ్యమైన అంశం బాలికా విద్య.రాష్ట్రంలో ని బాలికలందరికి సమానత్వం, సమన్యాయం,విద్యారంగంలో నే కాకా సామాజికంగా సాధికారత సాధించాల్సిన అవసరం ఉంది.పాఠశాలల్లో బాలికలనమోదు, వారికి నేర్పే పాఠాలు నిజ జీవితములో ఎదురయ్యే సమస్యలను ,సవాళ్ళను తెలివిగా పరిష్కరించుకునే విదంగా ఉండాలి.వివక్షకు, హింసకు,అసమానతలకు గురి అవుచున్న బాలికలను చైతన్యపరుస్తూ,ధైర్యాన్ని కలిగించాల్సిన భాద్యత మన అందరిమీద ఉంది

గడప రఘుపతిరావు
9963499282

## నమ్మకం వమ్మయిన వేళ...

సఖా!
నీవే నా ప్రాణమంటూ
నువు చేసిన బాసలు నమ్మి,
కంటికిరెప్పలా కాచిన
కన్నవారిని కాదని
నీతో నా నవజీవనం సుందరమనుకుని
మధురోహలలో విహరిస్తూ,
వేదమంత్రాల నడుమ
నీవు కట్టిన పుస్తెతో ముడిపడిన
నా జీవితమిక మంగళ ప్రదమనుకుంటూ,
నీ చిటికెన వేలు పట్టుకుని
నీ వెంట కదిలాను.

నీకై అభిరుచుల్ని మార్చుకొని,
నా కోరికలను పంటి బిగువున పట్టి
నాలోని అద్భుత ప్రతిభను
నాలుగు గోడల మధ్యే బందీని చేసి,
నా ఆశయాలను సమాధి చేసుకొని
వంటింటి కుందేలుగా మారి,
నీ ఆశలు నెరవేరుస్తున్న సహధర్మచారిణిని.
కానీ నువ్వు చేస్తున్నదేంటి?
నీకై కన్నవారందరినీ వదిలి వచ్చిన అతివను
అబల అని ముద్రవేసి ఒంటరిని చేస్తున్నావే.
ధర్మార్థ కామములలో ఏనాడూ విడవనని,
కష్టసుఖాల్లో తోడునీడవుతానని,
నాతిచరామి అంటూ చేసిన
పెళ్లినాటి ప్రమాణాలు ఏమైనాయి?
మంత్రాల అర్థం తెలియక మరిచావా?
అర్థమే వ్యర్థమనుకున్నావా?

నమ్మకం వమ్మవుతున్న వేళ,
సహనం నశించిన వేళ,
ఎంతకాలమని సహించను నీ దాష్టీకాన్ని?
అర్థం చేసుకో మగువ మనసును,
తనకూ చిన్ని, చిన్ని ఆశలుంటాయని,
అందులోనే తనకు
ఆనందముంటుందని తెలుసుకో,
మంచి భర్తగా మసలుకో.

వేమూరి శ్రీనివాస్
తాడేపల్లిగూడెం, 9912128967

## వ్యాసకర్తలకు వినతి

రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.

mantalukathalu@gmail.com

-ఎడిటర్

# తెలంగాణ ఆత్మ "తలపు" తడుతోన్న పాలన

హరగోపాల్ వంటి ప్రొఫెసర్లు, మేధావులు, విద్యావేత్తలకు ఏం స్వార్థం ఉంటుంది? సమోన్నత, సమగ్ర తెలంగాణ వికాసం తప్ప!అటువంటి నిస్వార్థ పెద్దలతో భేటీకే పదేళ్ళలో సమయం చిక్కని, ఇంకా చెప్పాలంటే అసలు మనస్కరించని పాలకుడి వ్యక్తిగత ఇష్టాయిష్టాల భావనా ఛత్రం నుంచి తెలంగాణ బయట పడింది.తెలంగాణ ఆత్మ "తలపు" తడుతోన్న ప్రజా పాలన ఆవిష్కృతం అవుతోంది. ఆ దిశగా కదలికలు ఏవో కొత్త ఆశలను చిగురింపజేస్తున్నాయి. వేలాది పుస్తకాలు ఔపోసన పట్టినా, మేథస్సును ఎంత కరిగించి రంగరించినా ప్రభుత్వం అంటే సొంత వ్యవహారం కాబోదు. విధానపరమైన నిర్ణయాల్లో సమాజ భాగస్వామ్యం లేకపోతే స్థిరమైన రాష్ట్ర వికాసం దుర్లభమే. పైగా అనర్థాలు ముసురుకుంటాయి.వివాదాల సుడిలో విలవిల తప్పదు. అంతిమంగా దేనికీ మంచిది కాదు. తెలంగాణలో తొట్టతొలి, మలి సర్కారును అదే అపప్రద చుట్టుముట్టింది. రెండు పర్యాయాల్లోని మంచికంటే చెడే రోజూ వినిపిస్తోంది. ఏకపక్ష, ఇష్టానుసార వైఖరే ఇందుకు మూలం. తెలంగాణలో మొదటిసారి ప్రభుత్వంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గత సర్కారుకు భిన్నంగా, ప్రజాస్వామ్యానికి దగ్గరగా ప్రస్తుతమైతే అడుగులు వేస్తోంది. విశేషంగా విద్యా సేవలు అందించిన చుక్కా రామయ్య సారును స్వయంగా ఇంటికి వెళ్ళి కలిసిన కొన్ని రోజులకే తటస్థులు, విద్యావేత్తలు, పెద్దలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం సమాలోచనల సర్కారు తీరును సూచిస్తోంది.ఏ సచివాలయమైతే ప్రభుత్వాధిపతి దర్శన భాగ్యం లేక ఏండ్లకు ఏండ్లు గత సంవత్సరాంతం వరకు చిన్నబోయిందో అదే సెక్రటేరియట్ లో సాక్షాత్తూ సీఎమ్మే అందుబాటులో ఉంటున్నారు. అంతేకాదు, సమాజంలోని పెద్దలను పాలనా కేంద్రంలో కలుస్తున్నారు. ఆచార్యులు హరగోపాల్, కోదండరాం, శాంతా సిన్హా, పి.ఎల్. విశ్వేశ్వరరావు, అల్దాస్ జానయ్య, పద్మజా షా, లక్ష్మీనారాయణ, మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళితో సమగ్ర విద్యా వికాసం గురించి ముఖ్యమంత్రి సంభాషించడం శుభపరిణామం. విద్యా–శిక్షణ–ఉపాధి ద్వారా తెలంగాణ సౌష్టవానికి తమ ప్రభుత్వం గాఢంగా కట్టుబడి ఉందని రేవంత్ సర్కారు ఆచరణలో చూపెడుతున్నది. మేధావులతో చర్చించిన అంశాలు ఉన్నత స్థాయి అధికారులైన తన ప్రధాన కార్యదర్శి శేషాద్రి, కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వేంకటేశం ఆలకించేలా సీఎం చేపట్టిన సమావేశం ఎంత విలువైనదో రుజువైంది. సర్కారు సీరియస్ నెస్ కు అద్దం పట్టింది. ప్రస్తావనకు వచ్చిన అంశాలపైమంత్రి ఉప సంఘంతోనూ చర్చించాలనే సీఎం విజ్ఞప్తి ప్రకారం ప్రభుత్వ విధానాలుగా కార్యరూపందాల్చే అవకాశాలకు బీజం వేసింది.

ఉమ్మడి రాష్ట్రంలో విద్యా శాఖకు 11 శాతంగా ఉన్న బడ్జెట్ కేటాయింపులు విభజన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో 6.4 శాతానికే కుదించిన కీలక అంశంపై ప్రభుత్వం నజర్ పడేలా ఈ భేటీ ఉపయుక్తం అయింది.

తెలంగాణ సమాజ పెద్దలతో సమావేశమైన రోజునే తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ స్థాపన కోసం విధివిధానాలపై అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుతో కలిసి ముఖ్యమంత్రి సమీక్షించారు.

ఏటా 20 వేల మందిలో నైపుణ్య లబ్ధికి, ఆపై ఉద్యోగాల్లో ప్రవేశానికి ఒక మహత్తరమైన సంకల్పాన్ని ఎంచుకున్నారు. ఉపాధికి అవకాశం ఉన్న 17 డిమాండ్

కోర్సులు చేర్చేలా ప్రాథమికంగా తలపోస్తున్నారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లోనే బిల్లు ఆమోదానికి

పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ జట్టును పురమాయించారు.

తెలంగాణ పౌరుల వ్యక్తిగత వికాసంతో రాష్ట్రం మొత్తం బాగుపడే మూలాలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం మనసు పెడుతున్న దాఖలాలు ప్రజల్లో ఆశావహ దృక్పథాన్ని రేకెత్తిస్తున్నాయి. ప్రొఫెసర్లు, విద్యావేత్తలతో మమేకమైన సీఎం వివిధ పత్రికాధిపతులు, సంపాదకులు, సీనియర్ పాత్రికేయులతోనూ భేటీ కోసం తెలంగాణ సమాజం వేచి చూస్తోంది!

ఇల్లెందుల దుర్గాప్రసాద్
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
హైదరాబాద్
9440850384

## అవని ఆక్రోశం

అమ్మనై ఆదరించాను
బొమ్మనై అలరించాను
ఊయలై జోకొట్టాను
బోయనై మిము మోశాను

కోకిలై జోల పాడాను
కాకినై మేలుకొల్పాను
మయూరమై నర్తించాను
సయ్యాటలే ఆడించాను

నాన్ననై పాలించాను
వెన్నెలే కురిపించాను
ముద్దలే తినిపించాను
ముద్దుగా మిము పెంచాను

అంబారీగా మారాను
అంబరమే నేనయ్యాను
ప్రకృతి వనరులు కాపాడుము
వికృత పనులనే వీడుము

గుండాల నరేంద్రబాబు
9493235992

# తెలంగాణ వైతాళిక కవినేత దాశరథి

### జూలై 22... దాశరథి కృష్ణమాచార్య జయంతి



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

తెలంగాణలో జన్మించిన గొప్ప వైతాళికులలో, మహాకవి దాశరథి అగ్ర శ్రేణికి చెందిన వారు. హైదరాబాద్ సంస్థాన విముక్తి మహోద్యమంలో దూకి, నిజాం నవాబు అలీఖాన్ ను ఎదిరించి, తెలంగాణ విముక్తికై కారాగార శిక్ష అనుభవించి, లక్ష్యాన్ని సాధించిన స్వాతంత్రోద్యమ కవి సింహం దాశరథి.

దాశరథిగా సుపరిచితులు అయిన %-% దాశరథి కృష్ణమాచారి 1925 జూలై 22 నాడు, ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా, చినగూడూరు గ్రామంలో శ్రీమతి వేంకటమ్మ, శ్రీమాన్ వేంకటాచార్యులకు జన్మించారు. దాశరథి రంగాచారి దాశరథి ఆయన తమ్ముడు.

చినగూడూరులో నాల్గవ తరగతినీ, ఖమ్మం ఉస్మానియా హైస్కూల్ లో మెట్రిక్యులేషన్ నూ పూర్తి చేశారు. ఖమ్మంలో చదువు కుంటున్నప్పుడే మీర్జాగాలిబ్ శృంగారాత్మక సాహిత్యాన్ని, ఇక్బాల్ విప్లవ గీతాలను అధ్యయనం చేశారు. మరోవైపు ఉపనిషత్తుల సారాన్ని ఎదనిండా నింపు కున్నారు దాశరథి .

"నా గీతావళి ఎంత దూరము ప్రయాణంబౌనో అందాక ఈ భూగోళమ్మున అగ్గి పెట్టెదను" %-% అంటూ విప్లవ చైతన్య మూర్తియై ప్రజ్వరిల్లినారు. ప్రజల బాధలకు,కారణ భూతులైన భూస్వాముల ఆటకట్టించాలనీ, రైతుల హక్కుల కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులతో కలిసిపోయారు. కార్యకర్తగా, కావ్యకర్తగా ఉద్యమించారు.

కోయగూడేలలో తిరిగి వాళ్లను సమైక్య పరచారు. లంబాడీలను, హరిజనులను, రైతులను, కూలీలను, వర్తకులను మేల్కొలిపి, వాళ్లను స్వాతంత్ర్యోద్యమంలో భాగస్వాములుగా చేశారు. పుంఖానుపుంఖంగా కవితలు రచించి, పీడిత ప్రజల, భావాలకు ప్రతినిధిగా తన కలాన్ని ఝుళిపించారు.

తెలుగు భాషా సంస్కృతుల పునరుద్ధరణ కోసం ఆంధ్ర సారస్వత పరిషత్తు సభలలో పాల్గొని, కావ్యగానం చేసేవారు దాశరథి. ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రథమ వార్షికోత్సవ సభ 1944 లో ఓరుగల్లు కోటలో ఏర్పాటైంది. రజాకార్లు సభపై %-% వేసిన పచ్చని పందిళ్లను తగులబెట్టారు. అప్పుడు దాశరథి నిర్భయంగా- " జ్వాలలో ఆహుతి అయిపోతాం గాని, కవి సమ్మేళనం జరిపి తీరుతాం " అంటూ గళం విప్పి
"ఓ పరాధీన మానవా! ఓపరాని
దాస్యము విదల్చ లేని శాంతమ్ము మాని,
తలుపులను ముష్టి బంధాన కలచివైచి,
చొచ్చుకొని పొమ్ము స్వాతంత్ర్య సురపురమ్ము"
అంటూ ప్రబోధించారు. సభాధ్యక్షులైన సురవరం ప్రతాపరెడ్డి వెంటనే లేచి 'సింహగర్జన చేశావు నాయనా' అంటూ దాశరథిని మెచ్చుకొన్నారు. దేవులపల్లి రామానుజరావు దాశరథి మెడలో పుష్పహారం వేసి కౌగలించు కొన్నారు. తరువాత 'మంచిర్యాల'లో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తు సభా కవి సమ్మేళనానికి, దాశరథి అధ్యక్షత వహించి ప్రజలను ప్రబోధించారు.

1945-46 ప్రాంతంలో దాశరథికి కమ్యూనిస్ట్ లతో అభిప్రాయ భేదాలేర్పడ్డాయి. అప్పుడు దాశరథి హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడానికీ, మహోద్యమాన్ని సాగిస్తున్న ' స్టేట్ కాంగ్రెసు' లో చేరినారు. స్వామీ రామానందతీర్థ నాయకత్వంలో, జమాలాపురం కేశవరావు, కొండా వెంకటరంగారెడ్డి, మాడపాటి హనుమంతరావు మొదలగు వారితో కలసి, స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు.



"ఇదేమాట ఇదేమాట పదేపదే అనేస్తాను" అంటూ, "నిజాం రాజు జన్మజన్మల బూజు" అంటూ, ఉద్యమ కవితావేశ మూర్తియై, దాశరథి సత్యాగ్రహానికి తలపడ్డారు. అప్పటి దాకా పొంచి ఉన్న పోలీసులు 'గార్ల ' గ్రామంలో, దాశరథిని అరెస్టు చేసి, నిజాం ప్రభుత్వం దాశరథికి 16 నెలల కఠిన కారాగార శిక్షను విధించింది. కొన్ని నెలలు వరంగల్ జైల్లో ఉంచి, తరువాత దాశరథిని నిజామాబాద్ సెంట్రల్ జైలుకు పంపింది. నిజామాబాద్ జైల్లో దాశరథి ముఖం కడుక్కునే బొగ్గుతో జైలు గోడ మీద "ఓ నిజాము పిశాచమా! కానరాడు నిన్ను బోలిన రాజుకు మాకెన్నడేని తీగెలను తెంపి, అగ్నిలో దింపినావు నాతెలంగాణ కోటి రత్నాల వీణ " అని రాస్తే జైలు అధికారులు తుడిచి వేయించారు. అపుడు అదే జైల్లో ఉన్న వట్టికోట ఆళ్వారు స్వామి, మళ్లీ మళ్లీ గోడ మీద రాసేవారు. జైల్లో దాశరథి స్వామి రామానంద తీర్థను దర్శించు కొన్నారు. స్వామీజీ దాశరథి సాహసాన్ని ప్రశంసించినారు.





హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల, గ్రామాల, డివిజన్ల లోని సమస్యల మీద మరియు అభివృద్ధి పనుల మీద వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు కు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్పందించి త్వరితిగతన సమస్యను మరియు అభివృద్ధి పనులను పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.

## బాబా సేవలో హర్యాన గవర్నర్ దత్తాత్రేయ ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



సికింద్రాబాద్ జూలై 21 (ప్రజామంటలు):
శ్రీసాయి సప్తాహ ఉత్సవాలల్లో భాగంగా ఏడవ రోజు గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని పద్మారావునగర్ లోని శ్రీసాయి వ్యాధి నివారణ ఆశ్రమంలో నిర్వహించిన పూజలకు హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరయ్యారు. ఆశ్రమ వ్యవస్థాపకులు సద్గురు సాయి కుమార్ బాబా కు 108 కలశాల గో క్షీరము, పంచఫలరసములతో అభిషేకం నిర్వహించారు. మహామృత్యుంజయ హెూమం నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం బాబా దివ్య సందేశాన్ని ప్రవచించారు. ఆలయ ఉత్తరాధికారి కీర్తిమా, కార్యదర్శి బి.చల్వరాయ్, కిరణ్, ఆలయ సిబ్బంది, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.



## జగిత్యాల పట్టణంలోని జంబిగద్దె ప్రాంతంలో వి కేర్ నూతన డయాగ్నస్టిక్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

## మనుమయుల హక్కుల సాధనకై చలో ఇంద్ర పార్క్ ధర్నా చౌక్

జనగామ జూలై 21 (ప్రజామంటలు):
తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద చేపట్టిన ధర్నాకు మద్దతుగా జనగామ నుండి వడ్రంగి కమ్మరి వృత్తిదారులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దీగోజు నర్సింహాచారి, మనుమయ సంఘం జిల్లా అధ్యక్షులు దీగోజు సాంబాచారి, ఉపాధ్యక్షులు బత్తోజు సిద్ధిరాములు, కోశాధికారి సాతెల్లి రాజు, యూత్ అధ్యక్షులు సరబోజు రాజు, ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు మద్దోజు గంగాభవాని మరియు సభ్యులు ఎర్రోజు అనంత ఆచారి, పడకంటి శ్రీరాములు, కందాలం యాక చారి, కందాలం నాగరాజు పాల్గొన్నారు.



## రావి ఆకు మీద దాశరథిని వేసిన ఆచార్య గాలిపెల్లి చోళేశ్వర్

(దాశరథి కృష్ణమాచార్యుల జయంతిని పురస్కరించుకొని)



గొల్లపల్లి జులై 21 (ప్రజామంటలు):
గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన ప్రముఖ లీఫ్ ఆర్టిస్ట్, మైక్రో ఆర్టిస్ట్, కవి, రచయిత ఆచార్య గాలిపెల్లి చోళేశ్వర్ చారి రావి ఆకు మీద చెక్కడం జరిగింది. తెలంగాణ అస్తిత పోరాటంలో నైజాం మీద కలంతో యుద్ధాన్ని ప్రకటించిన దాశరథి అని తెలిపారు. నా తెలంగాణ కోటి రతనాల వీణాని జైలు గోడల మీద రాసి మరి తన యొక్క తెలంగాణ గడ్డమీద ఉన్న ప్రేమను చాటుకున్న మహాకవి అని తెలిపారు. కేంద్ర సాహిత్య పురస్కారాలతో పాటు సినీ రచయితగా కూడా తెలంగాణ పేరును నాలుగు దిశల వ్యాపింపజేశారు. దాశరథి సాహిత్యంలో సమాజం కోసం నేల కోసం యువత పీడిత జనాలను యొక్క ఉత్తేజాన్ని నింపే సాహసం చేశారు దాశరథి. ఆ నల్లని సముద్ర గర్భం దాచిన బడ బాణాలమంతు ఆ నల్లని ఆకాశంలో కానరాని భాస్కరులు ఎందరో అంటూ మరుగున చీకటిలో మిగిలిపోయిన మహెూన్నత వ్యక్తుల గురించి చెప్పిన వ్యక్తి దాశరథి అని తెలిపారు. తెలంగాణలో సాహితీ వేదికలలో దాశరథి విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. శ్రీశ్రీ కళా వేదిక ద్వారా దాశరథి సాహిత్యాన్ని మరింత ముందుకు తీసుకుపోతామని సారి చెప్పారు చారి శ్రీశ్రీ కళావేదిక జాతీయ యువజన ఉపాధ్యక్షుడిగా కొద్ది రోజుల క్రితం నియమించబడ్డారు. దాశరథి చిత్రం పట్ల సాహితీవేత్తలు తెరవే సభ్యులు దాశరథి అభిమానులు చారిని కొనియాడారు

## పేద విద్యార్థి ఉన్నత చదువులకు ఎంపీ డా. కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి ఆపన్నహస్తం



వేలేర్ జూలై 21 (ప్రజామంటలు):
వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో పేద విద్యార్థి ఉన్నత చదువులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి అండగా నిలిచారు. వేలేరు మండలం, మల్లికుదుర్ల గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ వీరారెడ్డి కుమారుడు మనిర్వేశ్ రెడ్డి ఎంసెట్ లో ర్యాంక్ సాధించి, కిట్స్ వరంగల్ సివిల్ ఇంజనీరింగ్ లో సీటు సాధించారు. కాలేజీ ఫీజు చెల్లించే ఆర్థిక స్థోమత లేకపోవడంతో విషయం తెలుసుకున్న ఎంపీ డా. కడియం కావ్య ఎమ్మెల్యే కడియం శ్రీహరి , విద్యార్థి ఉన్నత చదువులను ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయం అందజేశారు. గతంలో కడియం ఫౌండేషన్ ద్వారా మనిర్వేశ్ రెడ్డి చదువులకు ఆర్థికంగా అండగా నిలిచిన ఎంపీ డా. కడియం కావ్య మరోసారి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.... ఉన్నతమైన చదువులు చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని వారు విద్యార్థికి సూచించారు. మంచి పేరు తెచ్చుకోవాలని, ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు



జమ్మికుంట జూలై 21 (ప్రజామంటలు):
గురు పౌర్ణమి సందర్భంగా జమ్మికుంట లోని శ్రీ లక్ష్మీ గణపతి షిరిడి సాయిబాబా దేవాలయం, సాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు సాయి మందిరంలో గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించారు. స్వామివారి ఉత్సవ మూర్తులకు పాదుకులకు అభిషేకం నిర్వహించారు స్థానిక దేవాలయాల వద్ద నారాయణులకు (యాచకులు) అల్పాహార వితరణ చేశారు.ప్రత్యేక భజనలు నిర్వహించి స్వామి వారిని కొలిచారు. స్థానిక శ్రీ లక్ష్మీ గణపతి శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో స్వామి వారికి అభిషేకం హెూమం నిర్వహించారు భక్తులకు అన్నదానం చేశారు. భగవాన్ శ్రీ సత్య సాయి సేవ సమితి దేవాలయ సమన్వయకర్త గన్ను సతీష్ చందా విశ్వనాథం పారిజాతం, డాక్టర్ సత్యం, శరత్ సత్యనారాయణ శివకుమార్ రమాదేవి, ఓంకారం, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యో పాపం.. చెత్తకుప్పల మధ్యలో పసిపాప..

### నిలోఫర్ లో ట్రీట్మెంట్ పొందుతూ మృతి



సికింద్రాబాద్ జూలై 21 (ప్రజామంటలు):
వైకల్యంతో పుట్టిన ఆడబిడ్డకు అదే శాపంగా మారింది. పేగు తెంచుకొని పుట్టిన ఆడ కూతురుపై ఏ మాత్రం దయచూపని కన్నవారు కర్కశంగా రోడ్డు పక్కన చెత్తకుప్పలో వేశారు. చిలకలగూడ ఎస్.ఐ. కిషోర్ కథనం ప్రకారం.... ఈనెల 14న గాంధీ ఆసుపత్రి బ్యాక్ గేట్ వైపు ఉన్న రహదారిపై నడుస్తు వెళ్తున్న ఓ మహిళకు పసికూన ఏడుస్తున్న చప్పుడు విని చూడగా రోడ్డు పక్కన చెత్తకుప్పల మధ్య ఉన్న దాదాపు 45 రోజుల వయస్సు కలిగిన చిన్నారి కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, వారు నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. ట్రీట్మెంట్ పొందుతూ ఆ చిన్నారి నిన్న ప్రాణాలు వదిలింది. పాప డెడ్ బాడీని గాంధీ మార్చురీకి తరలించి భద్రపరిచారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. తెలిపారు. చిన్నారి తల సాదారణ పరిమాణం కన్నా పెద్దదిగా ఉండటంతోనే కన్నవారు తమ కూతురును ఇలా రోడ్డు పక్కన పడేసి వెళ్ళినట్లు భావిస్తున్నారు.

## ఈనెల 23 న ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్లో బీసీలకు రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాలి

**కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో బీసీలకు 50 శాతం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్**

జగిత్యాల జూలై 21 (ప్రజామంటలు):
జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ%ా%. గత సంవత్సర కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా దేశ వ్యాప్తంగా బిసి ల ప్రధాన అంశం అయినటువంటి కుల గణన ప్రక్రియ చేపట్టి జనాభా దామాషా ప్రకారం బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తమ ప్రధాన ఎజెండాగా ప్రకటించి దాదాపు 8 నెలలు కావస్తున్నదని, కానీ ఈ ప్రభుత్వాలు ఇంతవరకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా మొట్టమొదటిసారి దాదాపు బీసీలు చాలా పెద్ద ఎత్తున ఓట్లు వేసి గెలిపిస్తే మా ఓట్లతో గెలిచి వారి మేనిఫెస్టోలో బీసీలకు పెద్దపీట వేస్తామని రిజర్వేషన్లు కల్పిస్తామని ఇంతవరకు ఒక్క హామీ నెరవేర్చలేదు. మరియు అసెంబ్లీలో కేవలం తీర్మానం మాత్రమే ప్రవేశపెట్టి ఎలాంటి చర్యలు తీసుకోకుండా గత ఎనిమిది నెలలుగా ఎందుకు జాప్యం చేస్తున్నారని బీసీ సంఘం డిమాండ్ చేస్తుంది. ఇలాంటి హామీలు గత ప్రభుత్వం కూడా ఇలాగే ప్రకటించి కేవలం తీర్మానం మాత్రమే ప్రవేశపెట్టి చేతులు దులుపుకుందని, కేవలం హామీలు ఇచ్చి ఎనిమిది నెలల కాలం వృధా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే స్థానిక సంస్థల్లో వాటా రాకుండా చేయాలని జాప్యం చేస్తున్నారని, బీసీ లకు అన్యాయం చేస్తున్నారని కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి రాబోయే కేంద్ర బడ్జెట్ లో బీసీలకు వచ్చే కేంద్ర బడ్జెట్లో బీసీలకు రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, సంయుక్త రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అలిశెట్టి ఈశ్వరయ్య, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మారిశెట్టి సూర్యప్రకాష్, బి.సి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, ముద్దం గంగారెడ్డి, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ స్పీకర్ పదవిపై విపక్షాల పట్టు

**- అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షాల డిమాండ్**



దిల్లీ (ప్రజామంటలు):
బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో పార్లమెంట్లో చేపట్టాల్సిన కార్యాచరణ గురించి చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో ప్రతిపక్ష పార్టీల నేతలు తమ డిమాండ్లను వినిపించారు. పార్లమెంట్ వేదికగా తమ గొంతు వినిపించేందుకు అవకాశం ఇస్తామన్న భరోసా కల్పించాలని కోరారు. డిప్యూటీ స్పీకర్ను ప్రతిపక్ష సభ్యుల నుంచి ఎంపిక చేయాలని కాంగ్రెస్ సీనియర్ నేతలు జైరాం రమేశ్, కె. సురేశ్ కోరారు. నీట్ పేపర్ లీకేజీపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.ఆంధ్రప్రదేశ్, బిహార్, ఒడిశాలకు ప్రత్యేకహోదా కల్పించాలని వైకాపా, జేడీయూ, బిజేడీ పార్టీల నేతలు డిమాండ్ చేశారు. సమాజ్వాదీ పార్టీ ఎంపీ రామ్గోపాల్ యాదవ్ హిందూ భక్తుల 'కావిడి యాత్ర' అంశాన్ని ప్రస్తావించారు. కావిడి యాత్ర జరిగే మార్గంలోని హోటళ్లపై కచ్చితంగా యజమాని పేరు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉత్తర్ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలోనే వివాదం ప్రారంభమైందన్నారు. ఇలా చేయడం వల్ల తమ వ్యాపారాలు దెబ్బతింటాయని ముస్లిం సామాజిక వర్గానికి చెందిన హోటల్ యజమానులు ఆందోళన చేస్తున్నట్లు వివరించారు. దీనిపై ఈ సమావేశాల్లో ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.సమావేశం అనంతరం పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా 44 పార్టీల నుంచి 55 మంది నేతలు సమావేశానికి హాజరైనట్లు చెప్పారు. సభలను సజావుగా నడిపించే బాధ్యత అధికారపక్షంతోపాటు ప్రతిపక్ష నేతలపైనా ఉంటుందన్నారు. పార్లమెంట్ నిబంధనలకు లోబడి ఎలాంటి చర్చకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కీలకమైన 24 శాఖలకు సంబంధించి స్టాండింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, వాటికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ డిమాండ్ చేశారు. అంతే కాకుండా వివిధ శాఖల మంత్రులతో ఎంపీలు నేరుగా సంప్రదింపులు జరిపేందుకు వీలుగా సంప్రదింపుల కమిటీలను పునరుద్ధరించాలని అఖిలపక్ష భేటీలో కోరినట్లు ఆయన తెలిపారు.బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమై ఆగస్టు 12 వరకు జరుగుతాయి. మొత్తం 6 బిల్లులను సభలో ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తోంది. అందులో 90 ఏళ్లనాటి ఎయిర్క్రాఫ్ట్ చట్టం కూడా ఉంది. కేంద్ర ప్రభుత్వం మంగళవారం బడ్జెట్ను ప్రవేశపెట్టనుంది. దీనికి ఒకరోజు ముందే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక సర్వేను పార్లమెంటు ముందు ఉంచనున్నారు.